www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 12 జులై 2023





రైతు భరోసా కేంద్రానికి తాళం వేసి నిరసన తెలుపుతున్న రైతులు

రైతన్నల ఆందోళన

రైతు భరోసా కేంద్రానికి తాళం వేసి నిరసన
ఇన్‌పుట్ సబ్సిడీ, పంట బీమాలో అధికారుల నిర్లక్ష్యం తగదు
వ్యవసాయ విస్తరణాధికారి మాకొద్దని డిమాండ్

ప్రజాశక్తి-కలసపాడు

ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా మంజూరు కాకపోడం, పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోకపోవడంతో రైతన్నలు ఆగ్రహించారు. తమకు వెంటనే బీమా మంజూరు చేయించాలని, అలసత్వానికి కారణమైన వ్యవసాయ విస్తరణాధికారిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వివరాలు.. మండలంలోని లింగారెడ్డిపల్లెకు చెందిన సుమారు 200 మంది రైతులు మంగళవారం రైతు భరోసా కేంద్రానికి చేరుకుని ఆందోళన చేపట్టారు. సచివాలయానికి, రైతు భరోసా కేంద్రానికి తాళాలు వేసి సుమారు రెండు గంటల పాటు అధికారుల విధులను అడ్డుకున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ నాగమురళీ హుటాహుటీనా సంఘటనా స్థలానికి వెళ్లి రైతులను శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అధికా రులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ లింగారెడ్డిపల్లె సచివాలయ పరిధిలోని పత్తి రైతులకు 2022 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి రావాల్సిన ఈ క్రాఫ్ ఇన్సూరెన్స్ డబ్బులు స్థానికులకు పడలేదని పేర్కొన్నారు. గ్రామ వ్యవసాయ విస్తరణాధికారి ఉమా మహేశ్వరి ఎరువులు, విత్తనాల సమాచారం కూడా తమకు అందించడం లేదని వాపోయారు. ఆమె బంధుగణానికే మేలు చేసేలా విధులు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఈ క్రాఫ్ట్ బుకింగ్‌లో అవకతవకలకు పాల్పడ్డారని, వెంటనే ఆమెను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై మండల వ్యవసాయాధికారి షరీఫ్ మాట్లాడుతూ విస్తరణాధికారిపై వచ్చిన అభియోగాలను పరిశీలించి, అవకతవకలుంటే చర్యలు తీసుకుంటామని చెప్పారు. పంట నమోదు చేసుకున్న వారందరికీ న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

డిసెంబర్‌లోపు అభివృద్ధి పనులు పూర్తి : కలెక్టర్

కడప : పాడా పరిధిలో పులివెందుల నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులను డిసెంబర్ మాసం నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ వి. విజయ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి పనులపై కలెక్టర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్వంత నియోజకవర్గం పులివెందులలో చేపట్టిన అభివృద్ధి పనులన్నిటినీ వేగవంతం చేసి నిర్దేశిత సమయంలోగా పూర్తి చేసేందుకు అధికారులంతా చర్యలు చేపట్టాలని సూచించారు. పులివెందులలో పురోగతిలో ఉన్న మెడికల్ కళాశాల పనులతో పాటు ఆర్అండ్ బి, పిఆర్, ఇరిగేషన్, హౌసింగ్, వ్యవసాయ మార్కెటింగ్ తదితర శాఖలకు సంబంధించిన జరుగుతున్న పనులను నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో జెసి గణేష్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, డిఎఫ్ఒ సందీప్ రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా, పాడా ఓఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి, పులివెందుల, జమ్మలమడుగు, కడప, బద్వేలు ఆర్‌డిఒలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, ధర్మచంద్ర రెడ్డి, వెంకట రమణ, ఇంజనీరింగ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాల పెంపునకు కృషి

కడప అర్బన్ : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పొందించేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎద్దుల రాఘవరెడ్డి, సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని సభా భవనంలో ఎంఇఒ, అడ్మినిస్ట్రేటివ్, అకాడమిక్, నిర్వహించి ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని చెప్పారు. అందుకు సంబంధించిన మండల స్థాయిలోని స్కూల్‌ల చేయాలని ఆదేశించారు. అకడమిక్ సంబంధించి జిల్లాలోని ప్రతి పాఠశాల ఆంగ్లమాధ్యమంలో బోధన జరగాలని ఆదేశించారు. 1 నుంచి 9వ తరగతి వరకు మిర్రర్ టెక్స్‌బుక్కును విద్యార్థులకు అందించాలన్నారు. అనంతరం జిల్లా కార్యాలయ సిబ్బంది బ్రహ్మానందరెడ్డి, శ్యామల పతి, ఉప విద్యాశాఖ అధికారి రాజగోపాల్ రెడ్డి, డిఇఒ కార్యాలయ ఎడి దేవరాజు, ఎంఇఒ అడ్మినిస్ట్రేషన్, అకాడమిక్, ప్రధానోపాధ్యాయులు, జిల్లా విద్యా కార్యాలయ, సమగ్ర శిక్ష, ఎంఇఒ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సిఎం వేసిన పునాదిరాళ్లు వెక్కిరిస్తున్నాయ్ : టిడిపి

కడప అర్బన్ : ముఖ్యమంత్రిగా వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఇప్పటివరకు అభివృద్ధి వేసిన 450 పునాదిరాళ్లు వెక్కిరిస్తున్నాయని, చేయని పనులకు రాళ్లు వేయడం ప్రజలను మభ్యపెట్టడానికా అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి ప్రశ్నించారు. గాయత్రి టవర్స్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.20 వేల కోట్లకు జీవోలు ఇచ్చిన జగన్ కనీసం రూ.200 కోట్లు అభివృద్ధికి ఖర్చు చేశారా అని నిలదీశారు. కడప ఉక్కుకు మూడుసార్లు ముక్కు ఒక్క గుంతన్న తీశారా ప్రశ్నించారు. ఒక్క పరిశ్రమ ఏర్పాటు కాలేదని, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు ఏమి చెబుతారన్నారు. సిఎం జగన్ హెలికాప్టర్‌లో వచ్చి సిసి రోడ్లు ప్రారంభించడం కంటే స్థానిక కార్పొరేటర్ ప్రారంభించి ఉంటే బాగుండేదని అన్నారు. టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ మాట్లాడుతూ సిసి రోడ్లను ప్రారంభించిన ముఖ్యమంత్రిని తాను ఎన్నడూ చూడలేదని చెప్పారు. జగన్ భయపడే పరదాల మధ్య తిరుగుతున్నారని చమత్కరించారు.

ప్రొద్దుటూరు ఎమ్మెల్యే భూదాహం వీడాలి

కడప అర్బన్ : ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి భూకబ్జాలకు అడ్డాగా చేసుకొని రాజ్యమేలుతున్నాడని టిడిపి ప్రొద్దుటూరు ఇన్‌ఛార్జి, ఉక్కు ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం గాయత్రి టవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరులో రియల్ ఎస్టేట్ రంగంలో వెంచర్ల వేయడంలో ఎమ్మెల్యే అవకతవకలకు పాల్పడుతున్నారని తెలిపారు. పట్టణ ప్రజలు స్థిరాస్తులను కాపాడుకోవాలంటే ప్రతి మూడు నెలలకు ఒకసారి రిజిస్ట్రర్ ఆఫీస్‌కి వెళ్లి స్థలాలను, భూములను పరిశీలించుకోవాలని సూచించారు. దొంగ డాక్యుమెంట్లతో విలువైన స్థలాలను కబ్జాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే తహశీల్దార్లను, రిజిస్ట్రేషన్ అధికారులను అడ్డం పెట్టుకుని దొంగ డాక్యుమెంట్లను సృష్టించి విలువైన స్థలాలను కబ్జాలు చేస్తున్నారని ఆరోపించారు. 2024లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రొద్దుటూరులో భూకబ్జాలు, అవినీతి, అక్రమాలపై, దొంగ డాక్యుమెంట్లు ఇచ్చిన అధికారులను, దోషులను కఠినంగా శిక్షిస్తామని పేర్కొన్నారు.

వేతనాల్లో జాప్యాన్ని నివారించాలి : యుటిఎఫ్

కడప అర్బన్ : ఇటీవల జరిగిన బదిలీలు, ఉద్యోగోన్నతుల్లో వివిధ పాఠశాలలకు వెళ్లిన ఉపాధ్యాయుల క్యాడర్ స్ట్రెంత్ సమస్యల వల్ల జీతాలు చెల్లించడంలో తీవ్ర జాప్యం ఏర్పడుతోందని, వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు డిమాండ్ చేశారు. మంగళవారం డిఇఒ రాఘవరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ ఇటీవల బదిలీలు, ఉద్యోగోన్నతులు పొందిన దాదాపు 50 శాతం మంది ఉపాధ్యాయులు ఈనెల జీతాలు అందుకోలేకపోయారని పేర్కొన్నారు. పిజిటిలుగా వెళ్లిన స్కూల్ అసిస్టెంట్లు రెండు నెలలుగా జీతాల కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. డిఇఒ పూల్‌లో ఉన్న ఎల్‌పి లకు కూడా జీతాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి ఉన్నత పాఠశాలలుగా మారిన పాఠశాలలకు డిడిఒ కోడ్స్ లేని కారణంగా వారికి జీతాలు ఆలస్యం అవుతున్నాయని పేర్కొన్నారు. తక్కువ మంది విద్యార్థులు ఉన్న ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయుల పోస్టులను తొలగించిన కారణంగా ఆ పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు కూడా జీతాలు ఆలస్యం అవుతున్నాయని తెలిపారు. ఆ పాఠశాలల ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించే మార్గదర్శకాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్, నాయకులు కిరణ్ కుమార్, జావిద్, సిద్దయ్య, శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు గంగన్న పాల్గొన్నారు.

యువగళం సంబరాలు


కడప అర్బన్ : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర రెండు వేలు కిలోమీటర్లు మైలురాయి చేరుకున్న శుభ సందర్భంగా మంగళవారం కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి. ఎస్. అమీర్ బాబు ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా బ్యాండ్ మేళాలతో ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిచ్చి వందలాది మంది కార్యకర్తలు, నాయకులతో కలిసి పాదయాత్ర చేశారు. ప్రజలకు అభివాదం చేస్తూ అరాచక ప్రభుత్వం గురించి ప్రజలకు వివరిస్తూ గోకుల్ లాడ్జి సర్కిల్‌లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేశారు. రెండో గాంధీ బొమ్మ వరకు పాదయాత్ర చేసి అక్కడ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లింగారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, జిలాని బాషా, సిటీ అధ్యక్షులు సానప రెడ్డి శివ కొండారెడ్డి, లక్ష్మి రెడ్డి, రవిశంకర్ రెడ్డి, జిల్లా ఎసి సెల్ అధ్యక్షులు మల్లేష్, ఆమూరి బాలదాసు, నక్కల శివరాం, సిటీ ప్రధాన కార్యదర్శి జయ కుమార్, సిటీ ఉపాధ్యక్షులు కొండా సుబ్బయ్య, సుబ్బరాయుడు యాదవ్, సిటి మహిళా నాయకులు మీనాక్షి, స్వర్ణ,సునీత, కళావతి పాల్గొన్నారు.

హోరాహోరీగా చిత్తూరు, అనంతపురం మ్యాచ్

కడప : కెఒఆర్‌ఎం క్రికెట్ మైదానంలో మంగళవారం ప్రారంభమైన చిత్తూరు, అనంతపురం జట్ల మ్యాచ్ హోరాహోరీగా సాగుతోంది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు మొదటి ఇన్నింగ్స్ లో 54.4 ఓవర్లలో 191 పరుగులకు ఆల్ అవుట్ అయింది. ఆ చెట్టులోని పి. భవాని ప్రసాద్ 77 పరుగులు చేశాడు. అనంతపురం జట్టులోని టి. ప్రతాప్ రెడ్డి 3, ఎం కె. లోహిత్ సాయి కిషోర్ 3 వికెట్లు తీసుకున్నారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 32.0 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసింది. చిత్తూరు జట్టులోని ఏ బ్రహ్మ సాయి తేజ రెడ్డి 2 వికెట్లు తీసుకున్నారు.

అంగన్‌వాడీల ఆగ్రహానికి

ప్రభుత్వం కూలక తప్పదు





అంగన్వాడీలనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఎ. గఫూర్

- చంద్రబాబుకు పట్టిన గతే జగన్‌కూ పడుతుంది
- రిటైర్మెంట్ బెనిఫిట్స్ అంగన్‌వాడీల హక్కు
- న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలి
- సమస్యలు పరిష్కరించకుంటే రాజకీయ సమాధి
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఎ.గఫూర్
- ముగిసిన అంగన్‌వాడీల 36 గంటల నిరసన
- పలు సంఘాల నాయకుల మద్దతు

ప్రజాశక్తి - కడప అర్బన్

అంగన్‌వాడీల ఆగ్రహానికి గురైన ఏ ప్రభుత్వమైనా కూలక తప్పదని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఎ.గఫూర్ హెచ్చరించారు. మంగళవారం ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన 36 గంటల నిరసన ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీలను గుర్రాలతో తొక్కించి, సమస్యలు పరిష్కరించకుండా వేధింపులకు గురిచేసిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని అంగన్‌వాడీలు గత ఎన్నికల్లో కూల్చి వేశారని గుర్తు చేశారు. 'బాబు'కు పట్టిన గతే సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి పట్టకూడదంటే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదని పేర్కొన్నారు. తెలంగాణా కంటే మెరుగా రూ.14,500 ఇవ్వాలని కోరుతున్నారని తెలిపారు. గుజరాత్‌లో అంగన్‌వాడీలు రిటైర్ట్‌మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని హైకోర్టులో కేసువేశారన్నారు. గ్రాడ్యూట్ అమలు చేయమంటే ఇవ్వమని అనడం అంగన్‌వాడీల హక్కులను కాలరాయడమే అన్నారు. రిటైర్డ్ అయిన తరువాత పెన్షన్ ఇవ్వాల్సిందేనని చెప్పారు. ఇచ్చే రూ.10వేల వేతనానికే స్వర్గం అంటే ఎంఎల్‌ఎలు, మంత్రులకు ఇస్తున్న లక్షల జీతాలను ఏమనాలని ప్రశ్నించారు. జగన్ అధికారంలోకి రావాలని ఎంతో మంది అంగన్‌వాడీలు ఓట్లు వేశారని గుర్తు చేశారు. అంగన్‌వాడీల ఓటు ఒక్కటి కాదని, మురికివాడల్లో ప్రజలతో మమేకమైన వీరికి 200 ఓటర్లు తెలిసి ఉంటారని, లక్షమంది 2కోట్లు ఓట్లును ప్రభావితం చేయగలరని హెచ్చరించారు. సిఎం జగన్ గర్భగుడిలో విగ్రహంగా ఉన్నాడని, ఎన్నికలకు ఇక 6 నెలల సమయం ఉందని, ఒకసరి లోచించాలని చెప్పారు. చర్చల సందర్భంగా వేతనాలు ఒక్కటి అడగవద్దు అంటున్నారని, పెరిగిన ధరలను బట్టి వేతనాలు పెంచకుంటే ఎలా అని ప్రశ్నించారు. పని, యాప్‌ల భారం ఎక్కువైపోయిందని, నాలుగున్నర సంవత్సరాల్లో ఒక్క రూపాయి జీతం పెంచలేదని విమర్శించారు. తెలంగాణా సిఎం కెసిఆర్ అక్కడి వారికి పెంచారని గుర్తు చేశారు. సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చుట్టూ తిరిగి తిరిగి ఫలితం లేకపోవడంతో 36 గంటల నిరసన చేపట్టారని పేర్కొన్నారు. సెంటర్లకు రానివారి ఫొటోలు తీసి పెట్టండి అంటూ అధికారులు ఆదేశాలు జారీ చేస్తున్నారని, ఏమి చేస్తారో తామూ చూస్తామని హెచ్చరించారు. వివిధ కార్మిక సంఘాల మద్దతులో ఆందోళనలు మరింత ఉధృతం చేయకతప్పదని పేర్కొన్నారు. విజయవాడలో మహాధర్నా చేపడతామని తెలిపారు. ఫుట్ పాత్‌పై ఉన్న అంగన్‌వాడీలు తలుచుకుంటే సిఎం జగన్‌ను ఫుట్‌పాత్ పైకి లాగేస్తారని హెచ్చరించారు. సంక్షేమ పథకాలను వీరికి వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమాలను పోలీసులతో అణిచివేయవచ్చు అనుకునే జగన్‌కు 5 సంవత్సరాలకు ఒక్కసారి వచ్చే ఓటు అనే ఆయుధంతో తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.లక్ష్మిదేవి, బి.లక్ష్మిదేవి, కోశాధికారి అంజనీదేవి, సిఐటియు జిల్లా, నగర ప్రధాన కార్యదర్శులు బి.మనోహర్, వెంకటసుబ్బయ్య, నాయకులు సత్యం, ఎల్ఐసి యూనియన్ డివిజన్ కార్యదర్శి ఎ.రఘునాథరెడ్డి, యుఇఇయు నాయకులు శివశంకర్, సుదర్శన్‌రెడ్డి, కార్యకర్తలు, ఆయాలు ప్రసంగించారు. కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షులు చంద్రారెడ్డి, బైరవ ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం.ఆర్. నాయక్, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి డి.ఎం.ఓబులేసు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌బిఐ నిబంధనలు పాటించకపోవడం దారుణం

కడప : ఆర్‌బిఐ నిబంధనలు పాటించకుండా అధిక వడ్డీ రేట్లు దండుకునే ఫైనాన్స్ కంపెనీలపై అధికారులు చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో ఏ ఒక్క ఫైనాన్స్ కంపెనీ ఆర్‌బిఐ నిబంధనలు పాటించడం లేదన్నారు. పొరపాటున ఎవరిదైనా కంతు కట్టడం లేటు అయితే వారికి చెక్ బౌన్స్ ఛార్జీలు రూ.1000, లేటు ఛార్జీలు అదనంగా వేస్తున్నారని వాపోయారు. వాహనం సీజ్ చేసి గోడౌన్‌లో పెడితే అదనంగా రెంట్ వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోలు, లగేజి ఆటోలు లాంటి చిన్న వాహనాల విషయంలో మరీ ఘోరంగా వారిని వేధిస్తున్నారని చెప్పారు. విలేకరుల సమావేశంలో కార్మిక విభాగం కమలాపురం అధ్యక్షుడు అశోక్ రావు పాల్గొన్నారు.

వాలంటీర్ల గురించి మాట్లాడే అర్హత పవన్ కల్యాణ్‌కు లేదు : వైసిపి

కడప : వాలంటీర్లు సైనికుల్లా పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తున్నారని, అలాంటి వారి గురించి మాట్లాడే అర్హత పవన్ కల్యాణ్‌కు లేదని వైసిపి జిల్లా అధ్యక్షులు కే. సురేష్ బాబు అన్నారు. గ్రామ వార్డు వాలంటీర్లకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సురేష్ బాబు మాట్లాడారు. ప్రపంచ దేశాల్లో కరోనా వచ్చినప్పుడు శభాష్ అనిపించుకున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అని అన్నారు. కరోనాలో వాలంటీర్ లు నిరంతరం పనిచేసి ప్రజలకు సేవ చేశారన్నారు. ముందు పవన్ కళ్యాణ్ ఎలా మాట్లాడాలో నేర్చుకోవాలని హితవు పలికారు. సమావేశంలో వైసిపి నాయకులు నారపు రెడ్డి సుబ్బారెడ్డి, కార్పోరేటర్ సూర్య నారాయణ ,బిసి విభాగ అధ్యక్షుడు బంగారు నాగయ్య, దాసరి శివ ,తోట కృష్ణ , స్టూడెంట్ విభాగ అధ్యక్షుడు సాయి దత్త , సాయి పేట శ్రీను, బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఒరిగిందేమీ లేదు

ప్రజాశక్తి - కడప



మాట్లాడుతున్న బండి సుమంత్‌కుమార్

ముఖ్యమంత్రి కడప జిల్లా పర్యటన వల్ల నిరుద్యోగులకు ఒరిగిందేమీ లేదని రాష్ట్రంలో ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయమని అడగడమే నేరమా జగనన్న అని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండి సుమంత్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్ ప్రశ్నించారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర విభజన నేపథ్యంలోని కడప ఉక్కు ఫ్యాక్టరీ శంకుస్థాపనలకే పరిమితమై నేడు సమాధి రాళ్లుగా ఎక్కిరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరమూ మెగా డీఎస్సీ ద్వారా 50 వేలు ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి చేస్తామన్న మాట నీటి బుడగలాగే మిగిలిందన్నారు కొప్పర్తి పారిశ్రామిక వాడలో ప్రచారమే తప్పక పరిశ్రమలు రాలేదన్నారు. రూ.55 కోట్లతో దేవుని కడప చెరువు, రూ.30 కోట్లతో బుగ్గ వంక సుందరీకరణలు ఎప్పుడు జరుగుతాయి అన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు బాధితులకు ఇప్పటికీ పునరావాసం దక్కలేదన్నారు. యుద్ధ ప్రాతిపదికన శంకుస్థాపన చేసిన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో డిసిసి ప్రధాన కార్యదర్శి ప్రసాద్ గౌడ్, యూత్ కాంగ్రెస్ ప్రొద్దుటూరు అసెంబ్లీ అధ్యక్షుడు వంశీ యాదవ్, సుల్తాన్ మోహిద్దీన్ పాల్గొన్నారు.

ప్రత్యేక లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి

కడప : జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 22న ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు, కక్షిదారులు సద్వినియోగం చేసుకొని సత్వర న్యాయం పొందాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.అన్నపూర్ణ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఎ సెక్రటరీ ఎస్. కవిత తెలిపారు. మరింత సమాచారం కోసం 08562 258622, 244622 నంబర్లకు ఫోన్ ద్వారా సంప్రదించాలన్నాం

విద్యార్థులకు అధిక ప్రాధాన్యత కల్పించాలి

కడప : సెంచరీ ప్లైవుడ్ కంపెనీలో స్థానిక విద్యార్థులకు అధిక ప్రాధాన్యత కనిపించాలని ఎన్ఎస్‌యుఐ జిల్లా కార్యదర్శి జీవన్ కుమార్ డిమాండ్ చేశారు. బద్వేల్ నియోజకవర్గంలో ఉండేది ఒకే ఒక కంపెనీ అని దాని చుట్టూ ఏడు మండలాలున్నాయని చాలామంది విద్యార్థులు చదివి ఉద్యోగాలు లేక ఖాళీగా ఉన్నారని, వారికి ఉపాధి కల్పించకుండా స్థానికేతరులకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానికేతరులకు ఉపాధి కల్పిస్తే స్థానికులు ఎక్కడికి పోవాలి ప్రశ్నించారు. స్థానికులకు అవకాశం కల్పించకపోతే అన్ని యువజన సంఘాలను కలుపుకొని భారీ ఎత్తున ధర్నాలు చేపడతామని హెచ్చరించారు.

ఆర్‌టిసి ఉద్యోగుల సేవలో ఇయు

కడప అర్బన్ : ఆర్టీసీ ఉద్యోగుల సేవలో ఇయు కొనసాగుతూ ఉందని జోనల్ అధ్యక్ష, కార్యదర్శులు కె కె కుమార్, రాజశేఖర్ అన్నారు. మంగళవారం జోనల్ ఆఫీస్ వద్ద యూనియన్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కార్యదర్శి రాజశేఖర్ యూనియన్ జెండా ఆవిష్కరించారు. జోనల్ అధ్యక్షులు కె కె కుమార్ మాట్లాడుతూ 72 సంవత్సరాలుగా ఎంప్లాయిస్ యూనియన్ ఆర్టీసీ ఉద్యోగుల సేవలో కొనసాగుతున్న దని చెప్పారు. ఎన్నో సౌకర్యం కల్పించిన ఘనత యూనియన్ ది అన్నారు. కార్యక్రమం లో రిజనల్ సెక్రటరీ రామమూర్తి, రీజినల్ నాయకులు మణ్యం, హుస్సేన్, డిపో అధ్యక్షులు రాము గౌడ్, సెక్రటరీ బాల వెంకటేష్, కోశాధికారి శ్రీనివాసులు రెడ్డి, గ్యారేజ్ నాయకులు శ్రీను, నరసారెడ్డి, ప్రసాద్, చెన్నయ్య, మహిళా నాయకులు ప్రమీల, శారదా దేవీ, డిపో నాయకులు వినోద్, నరసింహ రెడ్డి పాల్గొన్నారు.

తూతూమంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

వల్లూరు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ఉపాధ్యక్షుడు గంగయ్య ఆధ్వర్యంలో ఎంపిడిఒ జుబేద అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది. మండలంలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులపై చర్చించారు. ముందుగా వివిధ శాఖల పనితీరుపై సమావేశంలో అడిగి తెలుసుకున్నారు. మండల ఉపాధ్యక్షుడు మాట్లాడుతూ మండలంలోని ప్రజాప్రతినిధులు అన్ని శాఖల అధికారులతో సమన్వయంగా చేసుకుంటూ మండల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడానికి నిర్వహించే ఈ సమావేశానికి అధికారులు గైర్హాజరవడం తగదన్నారు. పలు శాఖల అధికారులు వారి పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సమావేశంలో వివరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ శంకర్రావు, మండల విస్తరణ అధికారి ప్రసాద్, జడ్‌పిటిసి వెంకటసుబ్బయ్య, మాజీ జడ్‌పిటిసి అబ్బిరెడ్డి వీరారెడ్డి, ఎంపిటిసి రామకృష్ణారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులు రెడ్డి మండల అధికారులు సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

టిడిపి కడప పార్లమెంట్ కమిటీ కార్యదర్శిగా రామాంజనేయులు యాదవ్



నియామకపత్రం అందుకుంటున్న రామాంజనేయులు యాదవ్

కడప అర్బన్ : తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటు కమిటీ కార్యదర్శిగానగరంలోని 17వ డివిజన్ సిఎంఆర్ పల్లి ప్రొఫెసర్ కాలనీకి చెందిన బడుగు రామాంజనేయులు యాదవ్‌ను ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి అభ్యర్థన మేరకు అధిష్టానం నియమించింది. మంగళవారం స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టిడిపి కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్ అమీర్‌బాబు నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా బడుగు రామాంజనేయులు యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తనపై నమ్మకం ఉంచి కడప పార్లమెంటు కమిటీ కార్యదర్శిగా నన్ను నియమించినందుకు పార్టీ రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

అపార్ట్‌మెంట్ పైనుంచి కిందపడి విద్యార్థినికి గాయాలు

ప్రజాశక్తి - కడప అర్బన్



విద్యార్థిని పరామర్శిస్తున్న సిఐలు

నగరంలోని ఎన్‌జిఒ కాలనీలో ఓ ప్రయివేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న సంగీత అనే విద్యార్థి అపార్ట్‌మెంట్ నుంచి కిందపడింది. ప్రమాదవశాత్తు కింద పడిందా, ఆత్మహత్యకు ప్రయత్నించిందా అన్న విషయం పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. సంగీత తండ్రి గంగయ్య కూలీ పని చేసుకుంటూ రామాంజనేయపురంలో నివాసం ఉంటున్నాడు. ఒరిస్సా నుంచి వలస వచ్చి ఇక్కడ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ విజయరామరాజు విద్యార్థిని వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అమ్మాయిని చిన్నచౌక్ సిఐలు పరామర్శించారు. ఈ ఘటనపై డిఎస్‌పి షరీఫ్ మీడియాతో మాట్లాడుతూ అమ్మాయిని వివరాలు అడిగేందుకు ప్రయత్నించగా డాక్టర్లు అనస్తీసియా ఇవ్వడం వల్ల సరిగా చెప్పలేక పోయిందని పేర్కొన్నారు. ప్రస్తు తానికి గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉందని తెలిపారు. గాయాలతో ఉన్న విద్యార్థిని ఒకటి, రెండు ప్రయివేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేసేందుకు నిరాకరించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. వీరిపై వైద్య ఆరోగ్యశాఖ, రీజినల్ డైరెక్టర్, ఐఎంఎ, కలెక్టర్, రాష్ట్ర సెక్రటరీకి లేఖ రాస్తానని పేర్కొన్నారు.

అధిక జనాభా అనర్థమే

కడప : జనాభా పెరుగుదల వల్ల కలిగే దుష్పరిణామాలు, ఏర్పడే సమస్యలపై ఒకరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ సురేష్ రెడ్డి అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన సర్వీసుల శాఖ (స్టెప్) ఆధ్వర్యంలో మంగళవారం కడప నగరం చెముమియా పేటలో గల జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల (గంగాభవాని స్కూల్) లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానాటికి పెరుగుతున్న జనాభా, తద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించేందుకు ప్రతి ఏటా జూలై 11న 'ప్రపంచ జనాభా దినోత్సవాన్ని' నిర్వహి స్తున్నారు అని తెలిపారు. స్టెప్ సిఇఒ సి. సాయి గ్రేస్ మాట్లాడుతూ ఈ ఏడాది, లింగ సమానత్వం శక్తిని వెలికితీసి మహిళలకు, బాలికలకు తమ మాట వినిపించేలా అవకాశాలు కల్పించడడమనే థీమ్‌ని ఎంచుకున్నారని తెలిపారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు సోఫియా మాట్లాడుతూ కార్యక్రమాల వల్ల యువతకు ఎంతో అవగాహనా కలుగుతుందని, స్టెప్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు తమ పాఠశాలలో నిర్వహించాలని కోరారు. అనంతరం వ్యాస రచన, వక్తృత్వ పోస్టర్ రైటింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో దాదాపు 415 మంది బాలికలతో పాటు పాఠశాల పిఇటి విజయ లక్ష్మి, స్టెప్ మేనేజర్ వి.వి. సుబ్బరాయుడు, సిబ్బంది ఎస్.అబ్బాస్ అల్లి, జి.వి. సుబ్బారావు, జి. నాగ శ్రీను పాల్గొన్నారు. **చెన్నూరు :** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది, ఆశావర్కర్లు, నరిసంగ్ కళాశాల విద్యార్థులతో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ చెన్నారెడ్డి, డాక్టర్ వంశీకృష్ణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర హెల్త్ ఎడ్యుకేటర్ లక్ష్మీదేవి, హెల్త్ సూపర్‌వైజర్లు సుబ్రహ్మణ్యం, లక్ష్మీ కుమారి, వైద్య సిబ్బంది ఆశాలు, వైద్య సిబ్బంది గీతాంజలి, ఫాతిమా జెడి కళాశాల నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. **పోరుమామిళ్ల టౌన్ :** టేకూరిపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో పుర వీధుల్లో సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ మేరీ ఎలిశా, డాక్టర్ శ్రీ విద్య, సిహెచ్ఒ నిర్మల , ఆరోగ్య విద్యాధికారి సాదు వెంకటేశ్వర్లు, పిహెచ్ఎన్ సుకన్య, సూపర్‌వైజర్ నాగమ్మ, ఫీల్డ్ సిబ్బంది, ఎఎన్ఎంలు, ఎమ్ఎల్‌హెచ్‌పి, ప్రాథమిక వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అవినాష్ గుప్తాపై చర్యలు తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి - కడప



మాట్లాడుతున్న తొగట వీర క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ

ఆలయ సిల్క్స్ యజమాని అవినాష్ గుప్తా పై తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఆ సంఘం ప్రతినిధులు జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండారు సూర్యనారాయణ మాట్లాడుతూ ధర్మవరం పట్టణానికి చెందిన సిల్క్ వస్త్ర వ్యాపారస్తులైన శశి, ఆనంద్‌లపై దౌర్జన్యంగా అవినాష్ గుప్తా దాడి చేయడం చాలా దారుణం అన్నారు. దాడికి పాల్పడ్డ అవినాష్ గుప్తా పై కఠిన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కల్యా సుధాకర్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బంద శంకర, కడప నగర శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి సుంకర రామచంద్రుడు, కోశాధికారి టేకూరి సుదర్శన్, గౌరవాధ్యక్షులు పల్లా బాల చౌడన్న, పల్లా మురళీకృష్ణ, వెలిగండ్ల సుబ్బరాయుడు, ఉమ్మడిశెట్టి సుబ్రహ్మణ్యం, అంబట్టి నాగయ్య, బొలిశెట్టి వెంకటస్వామి, బండి కృష్ణయ్య, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి : డిఇఒ

కడప అర్బన్ : ప్రభుత్వ పాఠశాలలో ఆధునిక సాంకేతికమైన టెక్నాలజీని ప్రభుత్వం ప్రవేశపెట్టిన శిక్షణను పూర్తి స్థాయిలో అవగాహణ పెంచుకోవాలని డిఇఒ రాఘవరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కెఎస్ఆర్ ఎం ఇంజినీరింగ్ కళాశాలలో 303 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణ రిసోర్స్ పర్సన్లు చెప్పిన వివిధ రకాల అంశాలను, ఆకలింపు చేసుకుని వాటిని తరగతి గదిలో అమలు చేసి ప్రత్యేక చొరవ చూపాలన్నారు.

వైసిపి నాయకుల్లో కొరవడిన ఉత్సాహం

ప్రజాశక్తి - వేంపల్లె

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడు రోజుల ఇడుపులపాయ పర్యటన వైసిపి నాయకుల్లో ఉత్సాహాన్ని నింపలేదని టిడిపి పులివెందుల ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. వేంపల్లెలోని గురుగు వీధి, పిరమిడ్ నగర్, శ్రీచైతన్య ప్రాంతాల్లో ఉన్న వైసిపి, తటస్థులు దాదాపు 50 కుటుంబాల యువకులు మంగళవారం టిడిపి మండల కన్వీనర్ రామ మునిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇనాయతుల్లా ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. టిడిపి కార్యాలయంలో వారికి రవీంద్రనాథ్‌రెడ్డి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వైఎస్ఆర్ వర్ధంతి రోజుకు సిఎం జగన్ ఇడుపులపాయకు వస్తున్నాడంటే రిసార్ట్ అన్ని భర్తీ కావడంతోపాటు ఆయా ప్రాంతాల్లో ప్రజలు దరఖాస్తులు ఇచ్చేందుకు స్టాల్స్ పెట్టేవారని చెప్పారు. పంటల బీమా వల్ల రైతులు బాగు పడింది లేదన్నారు. పులివెందుల నియోజకవర్గంలోని వైసిపి నుండి టిడిపిలోకి వలసలు వస్తున్నట్లు చెప్పారు. వేంపల్లెకు త్వరలో పార్టీకి చెందిన రెండు రాష్ట్ర పదవులు ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మైనార్టీ నేత మహమ్మద్ దర్బార్, జయచంద్రారెడ్డి, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు బాలసుబ్బారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు జగన్నాథరెడ్డి, కడప పార్లమెంటు ఉపాధ్యక్షుడు రామగంగిరెడ్డి, ఆర్‌వి రమేష్, మహమ్మద్ ఇనాయతుల్లా, దక్కా రమేష్, డాక్టర్ కరీముల్లా, ఇడుపులపాయ పిపి చెంద్రాయుడు, పెద్దింటి లక్ష్మణ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రవికుమార్, యంగ్ బాయ్ వరూప్, వీరబ్రహ్మం, గంగాధర్, ఈశ్వరయ్య, యుగంధర్, గొటారు నాగభూషణం, శేషారెడ్డి, జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.


పార్టీలోకి ఆహ్వానిస్తున్న టిడిపి ఇన్‌ఛార్జి బిటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి

పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం

పులివెందుల రూరల్ : ఇటీవల ఏలూరు సభలో జనసేన నేత పవన్‌కళ్యాణ్ వాలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం వారు నిరసన ర్యాలీ నిర్వహించారు. పవన్‌కళ్యాణ్ దిష్టిబొమ్మను చేబూని పాత బస్టాండ్ నుంచి సర్కిల్ వరకు ర్యాలీ చేశారు. అనంతరం పవన్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ 'సేవా దృక్పథంతో తాము పని చేస్తున్నా'మన్నారు. తమపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా పవన్ కళ్యాణ్ వాలంటీర్లకు క్షమాపణలు చెప్పకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. **చాపాడు :** వాలంటీర్ వ్యవస్థపై ఇష్టానుసారంగా మాట్లాడిన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను మంగళవారం స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో వైసిపి నాయకుల ఆధ్వర్యంలో వాలంటీర్లు దగ్ధం చేశారు. ఎంపిపి లక్ష్మయ్య, పార్టీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు జయసుబ్బారెడ్డి, ప్రసాద్, రామసుబ్బారెడ్డి, పుల్లయ్య, వెంకట సుబ్బయ్య, సర్పంచులు శ్రీనివాసులరెడ్డి, మహబూబ్ బీ, సుబ్బారెడ్డి, వాలంటీర్లు పాల్గొన్నారు.

షాపింగ్ రూముల ద్వారా రూ.38 లక్షల ఆదాయం

చక్రాయపేట : గండి దేవస్థానం ఆధ్వర్యంలో ఉన్న షాపింగ్ రూముల ద్వారా సంవత్సరానికి రూ.38 లక్షల 52,000 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గండి క్షేత్రంలో 44 షాపింగ్ రూములు బహిరంగ వేలం నిర్వహించారు. ఇందులో 35 రూములకు నెలకు రూ.3 లక్షల ఇరవై ఒక్క వెయ్యి చొప్పున సంవత్సరానికి రూ.38 లక్షల 52,000. ఆదాయం వస్తున్నట్లు గండి దేవస్థాన చైర్మన్ పినిపోటు రామచంద్ర ప్రసాద్ తెలిపారు. మిగిలిన 9 రూములకు ఆసక్తి చూపకపోవడంతో వాయిదా వేశారు. వాటికి కూడా త్వరలోనే వేలం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, ప్రధాన ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజా స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాతకు అభినందనలు

జమ్మలమడుగు : స్థానిక క్యాంబెల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎస్.ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఎస్.వెంకటసుబ్బారెడ్డికి రక్తం అవసరం కాగా.. ఆయన బంధువులు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మీనారాయణను ఫోన్ ద్వారా సంప్రదించారు. వెంటనే స్పందించి పెద్దముడియం మండలం జె.కొట్టాలపల్లి గ్రామానికి చెందిన సగిలి నరసింహారెడ్డి అనే వ్యక్తికి ఒ నెగటివ్ రక్తం ఇప్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌రావు, రక్తదాత నరసింహారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

యువగళానికి సంఘీభావ యాత్ర

సింహాద్రిపురం : నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లు సందర్భంగా మండలంలో సంఘీభావ యాత్రను నిర్వహించారు. గురిజాల నుంచి బిదినంచెర్ల వరకు టిడిపి మండల ఇన్‌ఛార్జి జోగిరెడ్డి, నాయకులు మునిరెడ్డిపల్లి రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర చేశారు. అనంతరం అక్కడే ఉన్న టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసుదేవరెడ్డి, కొండలు ఓబులరెడ్డి, మురళి పాల్గొన్నారు. **వేంపల్లె :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు అడుగడుగునా ప్రజలు నుండి అపూర్వ స్పందన లభిస్తున్నట్లు బీటెక్ రవీంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర 2000 వేల కిలోమీటర్ల పూర్తయిన సందర్భంగా వేంపల్లెలోని ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.

క్రైం కార్నర్


దాడిలో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని సొంపల్లె గ్రామంలో బోరు వేస్తుండగా పైపులు పగిలిన విషయంలో చోటుచేసుకున్న దాడి ఘటనలో నలుగురు గాయపడ్డారు. సిఐ నరేష్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం.. సొంపల్లి గ్రామానికి చెందిన గాని నాగభూషణం పొలం పక్కన నల్లమేకల చంద్రశేఖర్‌రెడ్డి పొలం ఉంది. నాగ భూషణం పొలంలో నుండి చంద్రశేఖర్‌రెడ్డి తన పొలానికి పైపులు వేశాడు. నాగ భూషణం తన పొలంలో బోరు వేస్తుండగా పైపులు పగిలిపోయాయి. పగిలిన పైపులకు డబ్బులు చెల్లిస్తానని నాగ భూషణం చెప్పినా చంద్రశేఖర్‌రెడ్డి వినకుండా సోమవారం రాత్రి పొలం వద్ద పంచాయతీ పెట్టాడు. పంచాయతీలో నాగ భూషణం మాట్లాడుతుండగా చంద్రశేఖర్‌రెడ్డి అతని ముగ్గురు కుమారులు, మరి కొందరు కట్టెలు, రాళ్లతో నాగ భూషణం ఆయన తండ్రి, అన్నలపై దాడి చేశారు. దాడిలో నాగ భూషణం, చిన్న గంగన్న, గంగరాజు, వరకుమార్ గాయపడ్డారు. భాదితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

పేరుకే నిషేధం..!

- యథేచ్ఛగా ప్లాస్టిక్ వినియోగం
- విచ్చలవిడిగా కవర్ల విక్రయాలు


మురుగు కాలువ నుంచి తీసిన ప్లాస్టిక్ కవర్లు, వ్యర్థాలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ప్లాస్టిక్ కవర్ల నిషేధం అమల్లో ఉన్నా.. కడప జిల్లాలో ఎక్కడ చూసినా ప్లాస్టిక్ కవర్లు దర్శనమిస్తున్నాయి. 75 మైక్రాన్‌లు కంటే తక్కువ మందం కలిగిన ప్లాస్టిక్ వినియోగంపై ప్రభుత్వం విధించిన నిషేధం పేరుకే పరిమితమవుతోంది. జిల్లాలో అన్ని నియోజకవర్గంలోనూ ప్లాస్టిక్ నిషేధం అమలు పకడ్బందీగా జరగడం లేదు. 50 మైక్రాన్‌లు కంటే తక్కువ మందం ఉన్న ప్లాస్టిక్ సంచుల తయారీ, వినియోగంపై నిషేధం విధించారు. దీన్ని ఉల్లంఘించిన వారికి జరిమానా విధించే నిబంధనలు అమలులో ఉన్నాయి. కానీ పేరుకే నిబంధనలు తప్ప, అవి ఎక్కడా అమలు కావడం లేదు. కాసులు కురిపించే వ్యాపారం కావడంతో వీటి అమ్మకాలను వ్యాపారస్తులు వదలడం లేదు. ప్రస్తుతం మార్కెట్లో 50 మైక్రాన్ల కంటే తక్కువ మందం ఉన్న సంచులు విచ్చలవిడిగా లభిస్తున్నాయి. జమ్మలమడుగు నగరంలో ప్లాస్టిక్ వినియోగం భారీగా పెరుగుతుండడంతో వ్యాపారులు కూడా వీటి అమ్మకాలను భారీగా పెంచేశారు. ప్లాస్టిక్ సంచుల అమ్మకందారులు తమ చేతి వాటాన్ని ప్రదర్శిస్తున్నారు. కవర్లు తయారు చేసిన తర్వాత 50 మైక్రాన్ల కంటే తక్కువ బరువు ఉన్న కవర్లపై ఎక్కువ మైక్రాన్లు బరువు ఉన్నట్లు చెబుతున్నారు. జమ్మలమడుగు నగరంలో ప్రతి చోట నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులకు ప్రధాన విక్రయ కేంద్రాలుగా మారాయి. హోల్‌సేల్ విక్రయాలు సైతం జోరుగా సాగుతున్నాయి. హోల్‌సేల్ జరిపే బడా వ్యాపారుల దుకాణాలపై కన్నెత్తి చూడడం లేదు. గోడౌన్లలో గుట్టలు గుట్టలుగా ప్లాస్టిక్ కవర్లు స్టాక్ ఉన్నప్పటికీ ప్రజా ఆరోగ్య సిబ్బంది దాడులు చేయడం లేదు. వ్యాపారులపై దాడులు నిర్వహించి నామమాత్రపు జరిమానాలు విధిస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాస్తవానికి కరోనా సమయంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగింది. ప్లాస్టిక్ ప్లేట్లు, వాటర్ బాటిల్, టీ కప్పులు, జ్యూస్ కప్పులు, గ్లాసులు, ఇలా 11 రకాల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువులపై కేంద్రం నిషేధం విధించింది. అంటే డిస్పోజల్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు వంటివాటిపై ఈ నిషేధం అమల్లో ఉంది. ప్లాస్టిక్ భూతం మానవాళికి ప్రమాద ఘంటికలు మోగిస్తూ ఉంది. జమ్మలమడుగు నగరంతోపాటు జిల్లాలో నిషేధిత ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగిపోతూ ఉంది. అయినా వాటి నిర్మూలన అంతంతమాత్రంగానే సాగుతూ ఉంది. ప్లాస్టిక్ వినియోగం హానికరం అని తెలిసినా వినియోగం మాత్రం తగ్గడం లేదు. 2011 నిబంధనల ప్రకారం మున్సిపల్ అధికారులు వ్యాపార మార్కెట్ దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్నా ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకొని, జరిమానాలు విధించాలి. అయితే ఈ నిబంధనలు ఎక్కడా పటిష్టంగా అమలు కావడం లేదు. తద్వారా ప్లాస్టిక్ వినియోగం రోజురోజుకూ విపరీతంగా పెరుగుతూ పోతుంది.

ఉక్కుపాదం మోపితేనే : స్వచ్ఛభారత్‌లో ప్లాస్టిక్ నిషేధం అత్యంత ప్రధానమైన అంశం. కానీ అధికారులు నిషేధంపై చేపట్టిన చర్యలు తూతూ మంత్రం కావడంతో స్వచ్ఛ సర్వేక్షన్ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు.

శ్వాసకోశ సమస్యలు : ఆరోగ్యంపై ప్రజలకు సరైన అవగాహన లేకపోవడంతో చాలామంది మినరల్ వాటర్ నీటి వినియోగంపై ఆసక్తి చూపుతున్నారు. ఈ నీటిని ప్లాస్టిక్ క్యాన్లలో నిలువ చేసి సరఫరా చేస్తున్నారు. వేడి వాతావరణంలో ఉన్నప్పుడు క్యాన్లు సీసాలో నిలువ చేసిన నీటిలో ప్లాస్టిక్ వ్యర్థాలు కలవడానికి 15 నిమిషాలు సరిపోతుంది. దీనివలన ప్రజలు రకరకాల వ్యాధులకు గురవుతారు. ప్లాస్టిక్ వస్తువులను నిషేధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పకడ్బందీగా అమలు చేస్తాం



ప్లాస్టిక్ వినియోగంపై నిషేధాజ్ఞలు పకడ్బందీగా అమలు చేస్తాం. పట్టణంలో పలుచోట్ల అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశాం. అలాగే వాలంటీర్‌ల ద్వారా ప్రతి ఇంటికి నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు వాడరాదని ప్రజలకు తెలియజేస్తాం. ప్లాస్టిక్ అమ్మకపుదారులపై భారీ జరిమానాలు విధిస్తాం. జమ్మలమడుగు పట్టణాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దుతాం. ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకురావాలి.

- వెంకటరామిరెడ్డి, కమిషనర్- జమ్మలమడుగు మున్సిపాలిటీ

ముఖ్యమంత్రి మాటలు హాస్యాస్పదం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

రైతులకు పరికరాలు, పంటలను మద్దతు ధరలతో కొంటున్నామని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదమని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి విమర్శించారు. స్థానిక నెహ్రూ రోడ్డులోని తన కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో కల్తీ విత్తనాలు, కల్తీ మందులు విచ్చలవిడిగా మార్కెట్‌లో అమ్మకాలు జరుగుతున్నాయని విమర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందన్నారు. పోలవరం నిర్మాణ విషయంలో ఎపి ప్రభుత్వ వైఫల్యం చెందిందని కేంద్రం ఆరోపిస్తుండగా, అందుకు రాష్ట్ర ప్రభుత్వం జవాబు చెప్పలేకపోయిందన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమన్నారు. పలు కార్పొరేషన్లు నిధులు ఇవ్వక నిర్వీర్యమయ్యాయని తెలిపారు. రోడ్లు చాలా అధ్వానంగా ఉన్నాయని, టెండర్లు పిలిస్తే కాంట్రాక్టర్లు ముందుకు రావడంలేదన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు నిర్వహణ నిధులు కూడా విడుదల చేయడంలేదన్నారు. ప్రొద్దుటూరులో ఇళ్ల నిర్మాణాలు వెయ్యి కూడా పూర్తి కాలేదన్నారు. అప్పులు తేవడం.. బటన్ నొక్కడం ఇదేనా ముఖ్యమంత్రి పని అని వరద ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని తెలిపారు. సమావేశంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, మాజీ కౌన్సిలర్ యర్రన్న, వద్ది బాలుడు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

పేదలందరికీ ప్రభుత్వ ఫలాలు


ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ప్రజలందరికీ ప్రభుత్వ ఫలాలు అందించాలన్నదే జగనన్న సురక్ష సదస్సుల లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఎస్.ఉప్పలపాడు గ్రామ సచివాలయ పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష సదస్సుల్లో ఎమ్మెల్యే పలువురికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో ప్రజల ముంగిటికే పాలన వచ్చిందన్నారు. సర్పంచు గురుదేవి, ఎంపిటిసి లక్ష్మీదేవి, వైసిపి నాయకులు శ్రీనివాసులురెడ్డి, సీనియర్ నాయకులు గురప్ప, ప్రసాద్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

చాపాడు : చియ్యపాడులో నిర్వహించిన జగనన్న సురక్ష గ్రామసభలో 473 మంది లబ్ధిదారులకు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలను అందజేశామని మండల ప్రత్యేక అధికారి సురేష్‌రెడ్డి తెలిపారు. తహశీల్దార్ సుభాని, ఎఒ రామాంజనేయులు, సిబ్బంది, సర్పంచు శివప్రసాద్, ఎంపిటిసి బాల నరసింహారెడ్డి, వైసిపి నాయకులు రమణారెడ్డి, రాజేంద్ర నాథరెడ్డి పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్) : అభివృద్ధి ఎవరు చేశారో, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నారో వారికే ఓట్లు వేయాలని రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోములవారిపల్లె పంచాయతీ ఒకటో సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వాలు, పాలకులు అభివృద్ధి చేయలేదన్నారు. సోముల వారిపల్లి పంచాయతీలో ప్రజలతో తనకు ఆత్మీయ అనుబంధం ఉందన్నారు. మనకు మంచి మెజార్టీ ఇచ్చారన్నారు. ఎంపిపి శేఖర్ యాదవ్ మాట్లాడుతూ 90 శాతం పనులు పూర్తయ్యాయన్నారు. ఎమ్మెల్యే తన సొంత నిధులతో ట్రాక్టర్ ఇచ్చారన్నారు. సర్పంచు ప్రశాంతి, ఎంపిటిసి కోటూరు వెంకటేష్, నజీర్ అహ్మద్, పాల్గొన్నారు.

నేడు మౌన సత్యాగ్రహం : పిసిసి

వేంపల్లె : బిజెపి అప్రజాస్వామిక, కక్ష సాధింపు చర్యలకు నిరసనగా విజయవాడ ధర్నాచౌక్ వద్ద ఈనెల 12న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే మౌన సత్యాగ్రహానికి తరలి రావాలని పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి పిలుపునిచ్చారు. వేంపల్లెలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గాంధేయ వాదానికి, గాడ్సే వాదానికి మధ్య సైద్ధాంతిక పోరాటం జరుగుతున్నట్లు చెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వాన కాంగ్రెస్ శ్రేణులు గాంధేయ వాదం వైపు మోహరించారన్నారు. రాహుల్ భయంతో బిజెపి శ్రేణులు వణికి పోతున్నట్లు చెప్పారు. కాంగ్రెసు పార్టీ బిజెపి ఉడత ఊపులకు, బెదిరింపులకు భయపడదని హెచ్చరించారు. రాష్ట్రంలో టిడిపి, వైసిపి, జనసేన పార్టీలు బిజెపి చేస్తున్న కక్ష సాధింపు చర్యలను ఖండించకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెసు పార్టీ ప్రజా కోర్టులో తెల్చుకొంటుందన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి

చక్రాయపేట : ప్రభుత్వ పథకాలను ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలని వెలుగు సిసి కె.సుహాసిని పేర్కొన్నారు. నెలసరి సమావేశం ఏర్పాటులో భాగంగా మంగళవారం స్థానిక మండల కేంద్రంలోని ఉప్పల బాండ్లపల్లి గ్రామంలో డ్వాక్రా మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి పశువుల రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని నిరుద్యోగులకు తెలపాలన్నారు. ఆహార ఉత్పత్తులు, ఆదాయ కార్యక్రమాలకు రుణాలు మంజూరుచేయిస్తామన్నారు. ఉప్పల వాన్ల పల్లె డ్వాక్రా సంఘాల లీడర్లు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం సక్రమంగా ఇవ్వాలి

- చిత్తా విజయ్ ప్రతాప్‌రెడ్డి

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

ఎండియు ఆపరేటర్లు ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని తూకాలు సక్రమంగా ఇవ్వాలని, ప్రతి సంవత్సరం త్రాసులకు మోహర్ వేయించుకోవాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్త విజయ ప్రతాప్ రెడ్డి సూచించారు. మంగళవారం ఆర్‌అండ్‌బి అతిధిగృహంలో ఎండియు ఆపరేటర్లు, రేషన్ డీలర్లు, అంగన్వాడీ సూపర్వైజర్లు, హాస్టల్ వార్డన్‌లతో ఆయన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో డిడి సురేష్, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, వార్డెన్లు, సూపర్వైజర్లు, సిడిపిఒ శ్రీలత, ఎంఇఒ వీరారెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ కరిముల్లా, ఆర్ఐ సుజిత్ పాల్గొన్నారు.

అందరికీ మంచి పేరు తేవాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, కాలేజీకి, గురువులకు మంచి పేరు తేవాలని డివిఇఒ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మంగళవారం పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు గండికోట చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వై.చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం కూడా మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తోందన్నారు. గండికోట చారిటబుల్ ట్రస్టు వారికి అభినందనలు తెలిపారు. ట్రస్టు అధ్యక్షులు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వై.చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మంచి మార్కులు, ప్రతిభ కనబరచిన విద్యార్థులకు తమ గండికోట చారిటబుల్ ట్రస్టు ప్రోత్సాహకాలు అందించడంలో ముందుంటుందన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించి ఇంటర్ మొదటి సంవత్సరం హెచ్‌ఎసిలో 481 మార్కులతో జిల్లా మొదటి, రాష్ట్ర రెండవ ర్యాంకు సాధించిన టి.సునీల్, ఎంపిసిలో జి భార్గవ, బైపిసిలో 424 మార్కులు తెచ్చుకున్న విజయ్‌కుమార్, సిఇసిలో 462 మార్కులు తెచ్చుకున్న సి.హరిసాయి. ద్వితీయస్థానం విద్యార్థులు ఎంపిసిలో వెంకటప్రసాద్, బైపిసిలో మాబాషా, సిఇసిలో వసంత్‌కుమార్, హెచ్‌ఇసిలో శ్రీకాంత్‌కు మెడల్స్, ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ గంగాధర్‌రెడ్డి, అధ్యాపకులు ఏకోనారాయణ, రవీంద్రారెడ్డి, అశోక్ కుమార్ పాల్గొన్నారు.


బహుమతులు అందుకున్న విద్యార్థులతో అధ్యాపకులు, నాయకులు

అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్‌లో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - వేంపల్లె

అంతర్జాతీయ స్థాయిలో హాంకాంగ్‌లో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ఇడుపులపాయ ట్రిపుల్ ఐటికి చెందిన జ్యోతి అనే విద్యార్థి ప్రతిభ చాటినట్లు డైరెక్టర్ సంధ్యారాణి తెలిపారు. ఈ సందర్భంగా జ్యోతిని, పవర్ లిఫ్టింగ్ మాస్టర్ బాల గోవింద్ తివారిని మంగళవారం ఆమె అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో గత నెల 24 నుండి 30 వరకు హాంకాంగ్‌లో ఈ పోటీలు జరిగినట్లు చెప్పారు. బాల గోవిందు తివారి 93 కెజి, మాస్టర్-2 విభాగంలో 650 కిలోల బరువు ఎత్తి జాతీయ రికార్డు నెలకొల్పి 4 బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. అలాగే విద్యార్థి జ్యోతి జూనియర్ విభాగంలో 41 కేజీలు ఎత్తి 4 బంగారు పతకాలు సాధించి అంతర్జాతీయ చాంపియన్‌గా నిలిచినట్లు చెప్పారు. వీరిని ఛాన్సలర్ కెసి రెడ్డి, ఎడి రామభూపాల్‌రెడ్డి, డీన్ ఆఫ్ కెమిక్స్ రత్నకుమారి, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ఇమ్రాన్ షరీఫ్ అభినందించారు.

జనాభా పెరుగుదలతోనే సమస్యలు

వేంపల్లె : జనాభా అధికంగా ఉండడం వల్ల సమస్యలు ఎక్కువ అవుతాయని ప్రభుత్వ వైద్యురాలు స్వాతి సాయి పేర్కొన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా తాళ్ళపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తాళ్ళపల్లె గ్రామంలో మంగళవారం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనాభా తగ్గించుకొనేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. జనాభా వల్ల వచ్చే సమస్యలపై కూడా ప్రతి కుటుంబం అవగాహన పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు హబిబుల్లా, హేమమాలిని, పిఇటి భారతి, అరుణ, స్టాఫ్‌నర్స్ జ్యోతి, నాగ స్వర్ణలత, ఆశాలు పాల్గొన్నారు. **బ్రహ్మంగారిమఠం :** ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం బి.మఠం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య అమృత మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎస్.పుష్పరాజు, హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య, మాధవ నాయుడు, టెక్నీషియన్ రమణ, ఎమ్ఎల్‌హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు. **ఎర్రగుంట్ల :** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా పట్టణ పరిధిలో ఆరోగ్య సిబ్బంది మంగళవారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు విద్యార్థులతో కలిసి నిర్వహించిన ర్యాలీని మున్సిపల్ కమిషనర్ జగన్నాథ్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎర్రగుంట్ల వైద్యులు శ్రీనాథ్‌రెడ్డి, జ్యోత్స్న, సూపర్వైజర్ ఓబులేసు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. చిలంకూర్‌లో కూడా వైద్యులు డాక్టర్ సాయిచరిత ఆధ్వర్యంలో జనాభా నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ నాగముని రెడ్డి, సిహెచ్ఒ రమాదేవి, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంపై ఆరా

ఎర్రగుంట్ల : పట్టణ పరిధిలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలను స్టేట్ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయ ప్రతాపరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం అమలుపై విద్యార్థులతో ఆరా తీశారు. హెచ్ఎం రామాంజనేయరెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రఓబుల్‌రెడ్డి, పేరెంట్స్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటిపేరు, చిరునామా మార్పు

డేరంగుల చెంచయ్య అను నేను గతంలో మా అత్తగారి ఇంటి పేరు, చిరునామా అయిన తమ్మిశెట్టి చెంచయ్య, బి.కోడూరు మం. తంగేడుపల్లి గ్రామం పేరుతో పాస్పోర్టు చేయించుకున్నాను. ప్రస్తుతం డేరంగుల చెంచయ్య అను పేరుతో మా స్వగ్రామం కడప జిల్లా, కాశినాయన మండలం, ఆకుల నారాయణ పల్లి గ్రామానికి మారడం జరిగినది.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No. 319/2022

తిరుపాటి చిన్న వెంకటనారాయణ, తండ్రి లేట్ కోనప్ప, వయస్సు 57 సం॥లు, హిందూ, ఎంప్లాయిసాకిన్, డి.నెం.5/1717, గీతాశ్రమం వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ...వాది

Vs

జొల్లు కిషోర్ కుమార్‌యాదవ్, తండ్రి జొల్లు కుళ్ళాయప్ప, హిందూ, వయస్సు 50 సం॥లు వ్యాపారం, C/o షాపు నెం. 6, బాలాజీ క్లాత్ మార్కెట్, న్యూ రాజసింహా హోటల్ ప్రక్కన, శివాలయం వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమను

పై నెంబరు దావాను వాది దావా బాకీ మొత్తం రూ.2,63,150/-లను రాబట్టుకొనుటకు గాను నీపైన దాఖలు చేసి ఉంటూ ఉన్నాడు. అయితే పై నెంబరు దావాయందు ప్రతివాది అయిన నీవు హాజరు అగుటకుగాను 17-08-2023వ తేదీన వాయిదా ఉన్నది. అట్టి దావానందు నీకు ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల పై కోర్టువారి ఎదుట 17-08-2023వ తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను, లేనంతట నీ పరోక్షమునందు తీర్మానించబడును.

తేది: 17/8/2023

//By Order of the Court//

బి.రాం ప్రసాద్‌రెడ్డి
అడ్వకేట్, ప్రొద్దుటూరు.

మహారాజశ్రీ కడప ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No. /2023
O.S.No. 134/2017

గరిశపాటి శ్రీనివాసులు. ...పిటీషనర్/వాది

Vs

వై.యర్రమదేవి Having died She's Lrs.D2 to D4.
D2. బండారు తాండవక్రిష్ణ, H/o వై.యర్రమదేవి, హిందు, వయస్సు 65సంవత్సరము, ప్లాట్ నెం.401, శిల్పసదన్, రాజారెడ్డి స్ట్రీట్, ఎస్.పి.బంగ్లా ప్రక్కన, కడప సిటి.
D3. బండారు రాధిక, W/o గౌరిశంకర్, D/o లేట్ వై.యర్రమదేవి, హిందు, వయస్సు 40సంవత్సరము, ప్లాట్ నెం.401, శిల్పసదన్, రాజారెడ్డి స్ట్రీట్, ఎస్.పి.బంగ్లా ప్రక్కన, కడప సిటి.
D4. బండారు హరిగోపాల్ స్వామి, S/o వై.యర్రమదేవి, హిందు, వయస్సు 34సంవత్సరము, ప్లాట్ నెం.101, వాసవీ అపార్ట్‌మెంట్స్, హబిబుల్లా స్ట్రీట్, కడప సిటి, కడప జిల్లా.

దావా సమన్లు

పై నెంబరు దావాను వాది, ప్రతివాది అయిన యర్రమదేవి పైన ప్రోనోటు బాకీ వసూలు కోరి పై రాజశ్రీ పై కోర్టులో దావాను దాఖలు చేసియున్నారు. పై దావాలో వై.యర్రమదేవి వారసులు అయిన మీరు హాజరగుటకు గాను 12.7.2023 తేదీన వాయిదా వుంటువున్నది. సదరు వాయిదా నాడు ఉదయం 10.30 గంటలకు ఆక్షేపణలు వున్న యెడల స్వయంగా గానీ, వకీలు ద్వారా గాని తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేది: 12/7/2023

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

వడ్డి సురేంద్రరావు, B.A.,B.L.,
అడ్వకేటు, కడప.
సెల్: 9393622664.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA.

E.A.No. 9/2023 IN E.P.No. 16/2021 IN O.S.No. 439/2017

Smt.G.Nagamunemma. ...Petitioner/D.H.R/Plaintiff

Vs

Mr.Y.Rama Subba Reddy. ...Respondent/J.D.R/Defendant

NOTICE

The petitioner / DHR filed the above petition to add the legal heirs of the deceased/ JDR :as· parties to the above E.P proceedings. The E.P is for sale of EP schedule property and the petition stands posted to 26-07-2023, at 10.30 A.M. for appearance of proposed parties. If the proposed parties have any objection the same may be filed through council or personally on 26-07-2023 at 10.30 AM. If in the event of proposed parties failure to appear in the court on that day, they court may pass appropriate orders in the above E.P.

Proposed parties:-
1. E.PYerraguntla Sunanda, W/o. late Y.Rama Subba Reddy, aged about 45 years, house Wife
2. Yerraguntla Obul Reddy, S/o. Late Y.Rama Subba Reddy, aged about 28years, private employee,
3. Yerraguntla Sreekanth Reddy, S/o Late Y. Rama Subba Reddy, aged about 25years private employee, all are R/o. #45/197-11, Balaji Nagar, Chemmumiahpeta, R.V. Nagar, Kadapa, Y.SR District.

//By Order of the Court//

B.BHASKAR, M.A.,B.L.,
Advocate for Petitioner/DHR

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KADAPA.

E.A.No. 85/2023 IN E.P.No. 17/2021 IN O.S.No. 441/2017

Sri M.C.Krishnaiah. ...Petitioner/D.H.R/Plaintiff

Vs

Mr.Y.Rama Subba Reddy. ...Respondent/J.D.R/Defendant

NOTICE

The petitioner / DHR filed the above petition to add the legal heirs of the deceased/ JDR :as· parties to the above E.P proceedings. The E.P is for sale of EP schedule property and the petition stands posted to 26-07-2023, at 10.30 A.M. for appearance of proposed parties. If the proposed parties have any objection the same may be filed through council or personally on 26-07-2023 at 10.30 AM. If in the event of proposed parties failure to appear in the court on that day, they court may pass appropriate orders in the above E.P.

Proposed parties:-
1. E.PYerraguntla Sunanda, W/o. late Y.Rama Subba Reddy, aged about 45 years, house Wife
2. Yerraguntla Obul Reddy, S/o. Late Y.Rama Subba Reddy, aged about 28years, private employee,
3. Yerraguntla Sreekanth Reddy, S/o Late Y. Rama Subba Reddy, aged about 25year private employee, all are R/o. #45/197-11, Balaji Nagar, Chemmumiahpeta, R.V. Nagar, Kadapa, Y.SR District.

//By Order of the Court//

B.BHASKAR, M.A.,B.L.,
Advocate for Petitioner/DHR

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి : కడప వారి కోర్టులో

I.A.No. 449/2021
O.S.No. 19/2020

బి.రవీంద్రనాథరెడ్డి. ...పిటీషనర్/వాది

Vs

1. నంద్యాల రెడ్డెప్ప & 16 మంది ఇతరులు. ...రెస్పాండెంట్లు/ప్రతివాదులు

పై I.A.లో రెస్పాండెంట్లు నెం.15 నుండి 17 వాదులకు పత్రికా ముఖముగా నోటీసులు

To,
R15. శ్రీమతి నంద్యాల సావిత్రి, W/o కి.శే.ఎన్.సోమశేఖర్.
R16. కుమారి నంద్యాల పూజపార్వతి, D/o కి.శే.ఎన్.సోమశేఖర్.
R17. Mr.నంద్యాల వీరగణేష్, S/o కి.శే.ఎన్.సోమశేఖర్.

రెస్పాండెంట్లు 15 నుండి 17ల నివాసం 2-1-301, ఒయవాలతోట, పులివెందుల మిమ్ములను 15 నుండి 17వ ప్రతివాదులుగా చేర్చుటకు గాను పై I.A.ను పిటీషనర్ సలుపగా, సదరు I.A.లో మీ యొక్క హాజరుకు గాను 19-7-2023వ తేదీకి వాయిదా వున్నది. కావున సదరు 19-7-2023వ తేదీ ఉదయం 10.30 గం॥ని॥లకు మీరు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ హాజరై పై I.A.నెం నందు మీకు ఏదైనా ఆక్షేపణలు/అభ్యంతరాలు వున్న యెడల కోర్టువారికి తెలుపుకోనంతట, పై I.A.ని పరోక్షముగా తీర్మానించెదరు.

తేది: 11/7/2023

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్ బాబ్జీ,
అడ్వకేటు, కడప.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి : కడప వారి కోర్టులో

I.A.No. 450/2021
I.A.No.173/2020
O.S.No. 19/2020

బి.రవీంద్రనాథరెడ్డి. ...పిటీషనర్/పిటీషనర్/వాది

Vs

1. నంద్యాల రెడ్డెప్ప & 16 మంది ఇతరులు. ...రెస్పాండెంట్లు/రెస్పాండెంట్లు/ప్రతివాదులు

పై I.A.లో రెస్పాండెంట్లు నెం.15 నుండి 17 వాదులకు పత్రికా ముఖముగా నోటీసులు

To,
R15. శ్రీమతి నంద్యాల సావిత్రి, W/o కి.శే.ఎన్.సోమశేఖర్.
R16. కుమారి నంద్యాల పూజపార్వతి, D/o కి.శే.ఎన్.సోమశేఖర్.
R17. Mr.నంద్యాల వీరగణేష్, S/o కి.శే.ఎన్.సోమశేఖర్.

రెస్పాండెంట్లు 15 నుండి 17ల నివాసం 2-1-301, ఒయవాలతోట, పులివెందుల మిమ్ములను 15 నుండి 17వ ప్రతివాదులుగా చేర్చుటకు గాను పై I.A.ను పిటీషనర్ సలుపగా, సదరు I.A.లో మీ యొక్క హాజరుకు గాను 19-7-2023వ తేదీకి వాయిదా వున్నది. కావున సదరు 19-7-2023వ తేదీ ఉదయం 10.30 గం॥ని॥లకు మీరు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ హాజరై పై I.A.నెం నందు మీకు ఏదైనా ఆక్షేపణలు/అభ్యంతరాలు వున్న యెడల కోర్టువారికి తెలుపుకోనంతట, పై I.A.ని పరోక్షముగా తీర్మానించెదరు.

తేది: 11/7/2023

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్ బాబ్జీ,
అడ్వకేటు, కడప.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి : కడప వారి కోర్టులో

I.A.No. 452/2021
I.A.No.449/2020
O.S.No. 19/2020

బి.రవీంద్రనాథరెడ్డి. ...పిటీషనర్/పిటీషనర్/వాది

Vs

1. నంద్యాల రెడ్డెప్ప & 16 మంది ఇతరులు. ...రెస్పాండెంట్లు/రెస్పాండెంట్లు/ప్రతివాదులు

పై I.A.లో రెస్పాండెంట్లు నెం.15 నుండి 17 వాదులకు పత్రికా ముఖముగా నోటీసులు

To,
R15. శ్రీమతి నంద్యాల సావిత్రి, W/o కి.శే.ఎన్.సోమశేఖర్.
R16. కుమారి నంద్యాల పూజపార్వతి, D/o కి.శే.ఎన్.సోమశేఖర్.
R17. Mr.నంద్యాల వీరగణేష్, S/o కి.శే.ఎన్.సోమశేఖర్.

రెస్పాండెంట్లు 15 నుండి 17ల నివాసం 2-1-301, ఒయవాలతోట, పులివెందుల మిమ్ములను 15 నుండి 17వ ప్రతివాదులుగా చేర్చుటకు గాను పై I.A.ను పిటీషనర్ సలుపగా, సదరు I.A.లో మీ యొక్క హాజరుకు గాను 19-7-2023వ తేదీకి వాయిదా వున్నది. కావున సదరు 19-7-2023వ తేదీ ఉదయం 10.30 గం॥ని॥లకు మీరు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ హాజరై పై I.A.నెం నందు మీకు ఏదైనా ఆక్షేపణలు/అభ్యంతరాలు వున్న యెడల కోర్టువారికి తెలుపుకోనంతట, పై I.A.ని పరోక్షముగా తీర్మానించెదరు.

తేది: 11/7/2023

//రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్ బాబ్జీ,
అడ్వకేటు, కడప.